**BSNL EMPLOYEES UNION**
BSNLEU
(Registered under Indian Trade Union Act 1926, Regn. No. 4896, New Delhi)
ANDHRA PRADESH CIRCLE
No. 74-29/1-5, Lalbahadur Sastry Road, Ayyappanagar, Vijayawada - 520 007

Circle President : K. PRABHAKARA RAO ✆ 94913 91244 | Circle Secretary : P. ASOKA BABU ✆ 94407 50111 | Circle Treasurer : N.S. SAIBABU ✆ 94930 56462

మైసూరు మహాసభ సర్క్యులర్ (1) తేదీ 25.12.2018

## 2018 డిసెంబరు 17 నుండి 20 వరకు మైసూరు లో జరిగిన

## బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 9వ మహాసభ పై నివేదిక

ప్రియమైన కామ్రేడ్స్,

**మహా సభ విశిష్టత**

బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 9వ అఖిల భారత మహాసభ మైసూరు లో 2018 డిసెంబరు 17 నుండి 20 వరకు మైసూరు లో జయమ్మ గోవిందగౌడ కళ్యాణ మంటపం లో జరిగినది. మన యూనియన్ చరిత్రలో ప్రతి మహాసభ ఒక మైలు రాయిగానే వుంటుంది. కానీ మైసూరు మహాసభ , బిఎస్ఎన్ఎల్ మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చాలా ఇబ్బందికరమయిన పరిస్థితులను ఎదుర్కోంటున్న సందర్భములో జరిగినది. ఈ పరిస్థితులను ఎదుర్కొనుటకు, అధిగమించేందుకు తగిన బలాన్ని చేకూర్చుకునే విధముగా ఈ మహా సభ నిర్ణయాలు వున్నాయి. ఇది ఈ మహాసభ విశిష్టత.

**ప్రారంభ సభ**

17.12.2018 ఉదయం యూనియన్ అధ్యక్షులు కా.బల్ బీర్ సింగ్ జాతీయ జెండాని , ప్రధాన కార్యదర్శి కా.పి. అభిమన్యు యూనియన్ జెండాని ఎగురవేశారు. అనంతరం ప్రారంభ సభ జరిగినది. కా.బల్ బీర్ సింగ్ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కా.పిఓ.అభిమన్యు అందరినీ ఆహ్వానించారు. మహాసభని మనము ఏ పరిస్థితులలో జరుపుకుంటున్నామో క్లుప్తముగా వివరించారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి కా.తపన్ సేన్ ప్రారంభోపన్యాసం చేశారు. బిఎస్ ఎన్ ఎల్ కు వ్యతిరేకముగా ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు బి ఎస్ ఎన్ ఎల్ యూనియన్ల ,అసోసియేషన్ల ఐక్యత కోసం బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వ రంగాన్ని , ప్రత్యేకించి టెలికాం రంగం లో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను దెబ్బ

తీసేందుకు ప్రభుత్వము పని చేస్తున్నదని అన్నారు. బిఎస్ఎన్ఎల్ ను కాపాడుకునేందుకు, వేతన సవరణ తదితర డిమాండ్స్ సాధించుకునేందుకు బిఎస్ఎన్ఎల్ యూనియన్లు ఐక్యపోరాటం చేస్తున్నందుకు అభినందించారు. మోడి ప్రభుత్వము వేగముగా అవలంబిస్తున్న ప్రయివేటీకరణ విధానాలను , కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు 2019 జనవరి 8,9 న జరుగు రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రారంభ సభలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ పూర్వ ప్రధాన కార్యదర్శి కా.వి.ఏ.ఎన్.నంబూదిరి , ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు కా.అమానుల్లా ఖాన్ , కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఉపాధ్యక్షులు కా. సీతాలక్ష్మి , బిఎస్ఎన్ఎల్ క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సెక్రెటరీ జనరల్ కా.అనిమేష్ మిత్రా, ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐబీడీపీఏ) ప్రధాన కార్యదర్శి కా.కె.జయరాజ్, బిఎస్ఎన్ఎల్ ఈయు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కా.స్వపన్ చక్రవర్తి , ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కా.సి.కె.గుండన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కా.ఎం.సి.బాలకృష్ణ ప్రసంగించారు.

**<u>మైసూరు పుర వీధులలో భారీ ప్రదర్శన</u>**

17వ తేదీ న భోజనాల అనంతరం మహాసభ ప్రతినిధులందరూ అదే విధముగా కర్ణాటక బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, నాయకులు మైసూరు పుర వీధులలో భారీ ప్రదర్శన లో పాల్గొన్నారు.

**<u>బీఎస్ఎస్ఎల్ పునరుద్ధరణ పై సెమినార్</u>**

అనంతరం యూనియన్ అధ్యక్షులు కా.బల్బీర్ సింగ్ అధ్యక్షతన "బి ఎస్ ఎన్ ఎల్ పునరుద్ధరణ" పై జరిగిన సెమినార్ లో బిఎస్ఎన్ఎల్ ఈయు ప్రధాన కార్యదర్శి కా.పి.అభిమన్యు , ఎన్ ఎఫ్ టి ఈ ప్రధాన కార్యదర్శి కా.చందేశ్వర్ సింగ్ , ఎస్ఎన్ఈఏ ప్రధాన కార్యదర్శి కా.కె.సెబాస్టిన్ , ఏఐబిఎస్ఎన్ఎల్ఈఏ ప్రధాన కార్యదర్శి కా.ప్రహ్లాద్ రాయ్, బిఎస్ఎన్ఎల్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి కా.సురేశ్ కుమార్ , బిఎస్ఎన్ఎల్ ఓఏ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కా.హెచ్.పి.సింగ్, కర్ణాటక సీజీఎం శ్రీ ఆర్.మణి , కార్పొరేట్ ఆఫీస్ జీఎం (రీస్ట్రక్చరింగ్) శ్రీ మనిష్ కుమార్ ప్రసంగించారు. జనరల్ సెక్రెటరీలందరూ తమ ఉపన్యాసాలలో 3.12.2018 నుండి జరగాల్సిన నిరవధిక సమ్మె ఎందుకు వాయిదా వేయాల్సి వచ్చినది , 2.12.2018న డి ఓ టి సెక్రెటరీ మరియు 3.12.2018న మంత్రి గారితో జరిగిన చర్చలలో సాధించనది ఏమిటి , ఈ విషయాలపై వివరించారు. వేతన సవరణ విషయం లో సభికులలో వున్న సందేహాలు ఈ వివరణల తరువాత తొలగిపోయాయి. మొదటి రోజు జరిగిన ఈ కార్యక్రమం లలో 3000 మందికి పైగా పాల్గొన్నారు.

## డెలిగేట్స్ సెషన్

రెండవ రోజు డెలిగేట్స్ సెషన్ ప్రారంభమయింది. అధ్యక్షులు కా.బల్ బీర్ సింగ్ మరియు ఉపాధ్యక్షులు అందరితో ఏర్పడిన ప్రిసీడియం డెలిగేట్స్ సెషన్ ను నిర్వహించింది. మొత్తం 1526 మంది డెలిగేట్సు , ఆబ్సర్వర్సు లో 1354 మంది హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి కా.పి.అభిమన్యు కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. ప్రభుత్వము రిలయన్స్ జియో కి అనుకూలముగా, బిఎస్ఎన్ఎల్ కు వ్యతిరేకముగా అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ఏయూఎబి ఏర్పాటుకు జరిగిన కృషిని వివరించారు. బిఎస్ఎన్ఎల్ సబ్సిడియరి టవర్ కంపెనీ ఏర్పాటును ఆపేందుకు జరిగిన పోరాటాలను , వేతన సవరణ విషయం లో జరిగిన పోరాటాలను , సాధించిన పురోగమనాన్ని , నాన్-ఎగ్జిక్యూటివ్సు డిమాండ్స్ పై యూనియన్ చేసిన కృషిని వివరించారు. అనంతరం ఆడిటెడ్ ఏకవుంట్సును ట్రెజరర్ కా.గోకుల్ బోరా సమర్పించారు. 17 వ తేదీన భోజన విరామం తరువాత జరిగిన సెషన్ నుండి 20 వ తేదీ భోజన విరామ సమయం వరకు మొత్తం 96 మంది ప్రతినిధులు మహా సభలో మాట్లాడారు.

మన సర్కిల్ నుండి కా.జి.ఎస్.ఎన్.రాజు (అధ్యక్షులు , బి ఎస్ ఎన్ ఎల్ ఈ యు , విశాఖపట్నం), కా.కె.రమాదేవి, విజయవాడ (సర్కిల్ యూనియన్ ఉపాధ్యక్షులు మరియు బి ఎస్ ఎన్ ఎల్ వర్కింగ్ వుమెన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యురాలు), కా.పి.అక్బర్ బాషా (అసిస్టెంట్ సర్కిల్ సెక్రెటరీ) మరియు సర్కిల్ సెక్రెటరీ కా.పి.అశోకబాబు మాట్లాడారు. ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా కా.పి.అశోకబాబు మరోసారి మాట్లాడారు. మనము అమలు చేయాల్సిన రెండు తక్షణ కర్తవ్యాలను వివరించారు. 3.12.2018 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెని ఏ యు ఏ బి ఎందుకు వాయిదావేసింది , సాధించిన విజయాలేమిటి , తదితర విషయాలను వివరించేందుకు , మరలా అవసరమయితే ఉద్యోగులను సమ్మెకి సంసిద్ధం చేసేందుకు ఏ యు ఎబి పిలుపుననుసరించి 26.12.2018 నుండి 29.12.2018 వరకు అన్ని జిల్లాలలో ఏయూఎబి నాయకత్వములో జాయింట్ జనరల్ బాడీ సమావేశాలు జరపాలని అన్నారు. మోడి ప్రభుత్వము బి ఎస్ ఎన్ ఎల్ తో సహా అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసే పనిలో, ప్రయివేటు పరమ్ చేసే పనిలో , కార్మిక హక్కులు రద్దు చేసే పనిలో , దేశ రక్షణ కు అవసరమయిన ఆయుధాలు తయారు చేసే పనిని అనుభవం గల ప్రభుత్వ రంగ సంస్థలయిన హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ , హిందుస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ , మజాగామ్ డాక్ తదితరాలను వదిలి పెట్టి అనుభవం లేని రిలయన్స్ తదితర ప్రయివేటు కంపెనీ లకు కట్టబెడుతున్నదని, దీనివలన్ దేశ ర్రక్షనకి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని , కాబట్టి ఈ ప్రయివేటీకరణ విధానాలను, కార్మిక హక్కులను రద్దు చేసే విధానాలకు వ్యతిరేకముగా 2019 జనవరి 8 , 9 తేదీలలో జరుగు దేశ వ్యాప్త రెండు రోజుల సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని మన యూనియన్ ఇచ్చిన పిలుపును అమలు చేయాలని అన్నారు.

మాట్లాడిన డెలిగేట్సు లో దాదాపు అందరూ 3 ,12,2018 నుండి జరగాల్సిన నిరవధిక సమ్మెని వాయిదా వేయాలని ఏయూఏబి తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించారు. బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణపై చర్చ జరిగినది.

**ప్రధాన కార్యదర్శి స్పందన-- ప్రధాన కార్యదర్శి నివేదిక,ఆడిటెడ్ ఎకవుంట్స్ కు ఏకగ్రీవ ఆమోదం**

అనంతరం ప్రధాన కార్యదర్శి కా.అభిమన్యు ఈ చర్చలపై సమీక్షించారు. డెలిగేట్సు ప్రస్తావించిన సమస్యలపై జవాబు ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి రిపోర్టును, ఆడిటెడ్ ఎకవుంట్సును మహాసభ ఏకగ్రీవముగా ఆమోదించింది.

**తీర్మానాలు, నిర్ణయాలు**

ముఖ్యమయిన సమస్యలపై మహాసభ అనేక తీర్మానాలను ఏకగ్రీవముగా ఆమోదించింది. ప్రధాన కార్యదర్శి ప్రతిపాదన మేరకు అనేక నిర్ణయాలను మహాసభ ఏకగ్రీవముగా ఆమోదించింది. మహాసభ ఆమోదించిన తీర్మానాలలో యూనియన్ గుర్తింపు సమస్యపై ఆమోదించిన తీర్మానానికి మిక్కిలి ప్రాధాన్యత వున్నది. యూనియన్ గుర్తింపు ఎన్నికలలో మొత్తం ఓట్లలో 50 శాతం గాని అంతకన్నా ఎక్కువగాని వస్తే ఆ యూనియన్ కు ఏకైక గుర్తింపు యూనియన్ హోదా ఇవ్వాలనే రూల్ ను గుర్తింపు రూల్సు నుండి తొలగించాలని ఈ తీర్మానం మేనేజిమెంటుని డిమాండ్ చేసింది. ఈ సమస్యపై బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కు మరియు ఎన్ ఎఫ్ టి ఈ కి విభేదం పెరిగే పరిస్థితి వున్నందున ఈ పరిస్థితిని నివారించి యూనియన్ల , అసోసియేషన్ల మధ్య నెలకొన్న ఐక్యతని మరింత బలపరచేందుకు , కొనసాగించేందుకు ఈ 50 శాతం నిబంధనను తొలగించాల్సిన అవసరం వున్నది. ఈ 50 శాతం క్లాజ్ తో నిమిత్తం లేకుండా బిఎసెనెల్ ఎంప్లాయీస్ యూనియన్ కు మాత్రమే గాక 15 శాతం కనీస ఓటింగు వచ్చిన ఏ యూనియన్ కయినా సరే గుర్తింపు యూనియన్ హోదాని ఇవ్వాలని ఈ తీర్మానం సారాంశం.

**ఏకగ్రీవముగా ఆఫీసు బేరర్సు ఎన్నిక-మహాసభ ముగింపు**

అనంతరం ఆఫీసు బేరర్సు ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినది. ఆఫీసు బేరర్సు లో వున్న వారిలో రిటైర్ అయిన అనేకులు తమ పదవులను వదులుకుని కొత్త వారికి ఇచ్చేందుకు అంగీకరించారు. ప్రతినిధుల హర్షధ్వానాలతో 20వ తేదీ సాయంత్రం 6 గం.కు మహాసభ ముగిసినది.

**ఆహ్వానసంఘం చేసిన ప్రశంసనీయమైన ఏర్పాట్లకు ఘనమైన అభినందనలు**

కా.సి.కె.గుండన్న, కా.ఎం.సి.బాలకృష్ణ,కా.హెచ్.వీ.సుదర్శన్, కా.సుబ్రమణియ, మరియు కా.మహాత్మా స్వామి ల నాయకత్వములో ఆహ్వాన సంఘం చేసిన ప్రశంసనీయమైన ఏర్పాట్లకు మహాసభ ఘనమైన అభినందనలు తెలియజేసింది. కర్ణాటక సర్కిల్ మరియు మైసూరు జిల్లా యూనియన్లు చేసిన ఏర్పాట్లు అభినందనీయం.

**<u>ఏకగ్రివముగా జరిగిన ఆఫీసు బేరర్సు ఎన్నిక- ఎన్నికయిన వారి పేర్లు:</u>**

**ప్రెసిడెంట్: కా. అనిమేష్ మిత్రా, పశ్చిమ బెంగాల్**

వైస్ ప్రెసిడెంట్:

1. కా. బల్ బీర్ సింగ్ , పంజాబ్
2. కా. నగేశ్ కుమార్ నల్వాడే, మహారాష్ట్ర
3. కా.ఆర్.ఎస్.చౌహాన్, ఎన్ టి ఆర్, న్యూ ఢిల్లీ
4. **కా.కె.రమాదేవి, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్**
5. కా. ఎం.కె.దవే, గుజరాత్
6. కా. కె.ఎస్.సౌన్, ఉత్తరాఖండ్

**జనరల్ సెక్రెటరీ: కా.పి.అభిమన్యు, పుదుచ్చేరి**

డెప్యూటీ జనరల్ సెక్రెటరీ: కా.స్వపన్ చక్రవర్తి, ఎన్ ఈ-1

**అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ:**

1. **కా.జె.సంపత్ రావు, తెలంగాణ**
2. కా. ఎస్. చెల్లప్ప, తమిళనాడు
3. కా. జాన్ వర్గీస్, మహారాష్ట్ర
4. కా.ప్రకాష్ శర్మ, మధ్యప్రదేశ్
5. కా.ఆర్.కె.మిశ్రా, యు.పి(ఈస్ట్)
6. కా.విజయకుమార్, కేరళ

**ట్రెజరర్: కా. గోకుల్ బోరా, అస్సాం**

ఆర్గనైజింగ్ సెక్రెటరీ:

1. కా.రమేశ్ చంద్, హర్యానా
2. కా. శిశిర్ కుమార్ రాయ్, కలకత్తా
3. కా. పి.కె.జైన్, రాజస్తాన్

4. కా.అమర్ జిత్ సింగ్, హిమాచల్ ప్రదేశ్
5. కా. నరేశ్ పాల్, యూపీ (వెస్ట్)
6. కా.ఎం.సి.బాలకృష్ణ, కర్ణాటక
7. కా. ఇర్ఫాన్ పాషా, కర్ణాటక
8. కా. ఎస్.డి.చౌదరి, టెలికాం ఫ్యాక్టరీ, ముంబాయి
9. కా.పి.ఆర్.పరమేశ్వరన్, కేరళ

**<u>మహాసభ ఏకగ్రీవముగా ఆమోదించిన తీర్మానాలు:</u>**

1) వేతన సవరణ, పెన్షన్ సవరణ, పెన్షన్ కంట్రిబ్యూషన్, బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్, డిరెక్టు రిక్రూటిస్ కు 2వ పి ఆర్ సి లో వదిలి వేయబడిన సమస్యల పరిష్కారం- ఈ డిమాండ్స్ పై మంత్రిగారితో జరిగిన చర్చలలో చెప్పుకోతగిన పురోగతి సాధించినందున , ఈ పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు కొంత సమయం అవసరమయినందున, 3.12.2018 నుండి జరగాల్సిన నిరవధిక సమ్మె ని ఏ యు ఎబి వాయిదా వేయటం సరైనదే. కానీ ఒక సమంజసమయిన గడువు లోగా ఈ డిమాండ్స్ ను సక్రమముగా పరిష్కరించకుంటే సమ్మె కి సంసిద్ధముగా వుండాలి.
2) బి ఎస్ ఎన్ ఎల్ ఉద్యోగులకు 3వ పే రివిజన్ పై
3) కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల సంఘాలు, బ్యాంకు, ఇన్సూరెన్సు, బి ఎస్ ఎన్ ఎల్ తదితర ఉద్యోగుల సంఘాలు , అనేక రంగాల ఉద్యోగుల సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాలకు, కార్మిక హక్కులపై చేస్తున్న దాడులకు వ్యతిరేకముగా 2019 జనవరి 8,9 తేదీలలో జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో బి ఎస్ ఎన్ ఎల్ ఉద్యోగులందరూ పాల్గొనాలి.
4) బి ఎస్ ఎన్ ఎల్ క్యాజువల్, కాంట్రాక్టు వర్కర్ల సమస్యలని పరిష్కరించాలి.
5) యూనియన్ గుర్తింపు రూల్సులో 50 శాతం అంతకన్నా ఎక్కువ వస్తే ఏకైక గుర్తింపు యూనియన్ హోదా ఇవ్వాలనే రూల్ ను తొలగించి 15 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వచ్చే యూనియంలన్నింటికి గుర్తింపు ఇవ్వాలి.
6) బిఎస్ఎన్ఎల్ రిటైరీస్ కు పెన్షన్ రివిజన్
7) స్టోర్స్ & మెటీరియల్స్ కొరతని నివారించాలి.
8) కార్మిక వర్గానికి మత సామరస్యం ఆవశ్యకత పై

(ఈ తీర్మానాలను త్వరలో తెలుగులోకి అనువదించి వాట్సప్/వెబ్సైట్ లలో అప్లోడ్ చేస్తాము)

**<u>మహాసభ నిర్ణయాలు:</u>**

1. 2019 జనవరి 8,9 తేదీలలో జరుగు రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెని బిఎస్ఎన్ఎల్ లో జయప్రదం చేయాలి. సమ్మెకి పిలుపునిచ్చిన ఇతర యూనియన్లను కలుపుకుని సమైక్యముగా ప్రచారం జరిగేందుకు ప్రయత్నించాలి.
2. క్యాజువల్, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మన యూనియన్ జోక్యం చేసుకోవాలి. కార్పొరేట్ ఆఫీసు ఇచ్చిన ఆర్డర్సు ప్రకారం కనీస వేతనాల అమలు , ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ ల అమలు, కార్పొరేట్ ఆఫీసు ఆదేశాల ప్రకారం జరుగుతున్న రిట్రెంచిమెంటు ఆపుదల, క్యాజువల్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకుల పై కక్ష సాధింపు చర్యలు, 7వ పే కమిషన్ ప్రకారం టి ఎస్ ఏం మరియు క్యాజువల్ మజ్దూర్ ల వేతన సవరణ, వదిలి వేయబడిన క్యాజువల్ మజ్దూర్ల, టిఎస్ఎం ల రెగ్యులరైజేషన్ తదితర సమస్యలపై బిఎస్ఎన్ఎల్ సిసిడబ్ల్యుఎఫ్ (బిఎస్ఎన్ఎల్ క్యాజువల్ కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్) తో కలిసి బిఎస్ఎన్ఎల్ ఈయు ఉద్యమించాలి.
3. బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితి మెరుగుదల కోసం కేంద్రీకరించి పని చేయాలి. "మీ ముంగిట బిఎస్ఎన్ఎల్" ఉద్యమానికి ఏయూఎబి ఇంతకీ ముందే పిలుపునిచ్చింది. బి ఎస్ ఎన్ ఎల్ మార్కెటింగు , సేల్స్ లను పెంచటం దీని లక్ష్యం. త్వరలోనే బి ఎస్ ఎన్ ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ వచ్చే పరిస్థితి వున్నది. ఆ వెంటనే 4 జి సర్వీసులు ప్రారంభించేందుకు బిఎస్ఎన్ఎల్ సిద్ధముగా వున్నది. దీనితోపాటుగా ఉద్యోగులందరూ క్రియాశీలకముగా "మీ ముంగిట బిఎస్ఎన్ఎల్" ఉద్యమం లో భాగస్వాములైతే బి ఎస్ ఎన్ ఎల్ ఆర్థిక పరిస్థితి తప్పనిసరిగా మెరుగుపడుతుంది. ఈ ఉద్యమాన్ని జయప్రదం చేసేందుకు బిఎస్ఎన్ఎల్ ఈయు చొరవ తీసుకోవాలి.
4. బి ఎస్ ఎన్ ఎల్ లో వున్న నాన్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ ల యూనియన్లు , అసోసియేషన్లలో ప్రధానమైనవన్నీ సమైక్య వేదిక అయిన ఏయూఎబి లో భాగస్వాములుగా వున్నాయి. అఖిల భారత స్థాయిలో ఏయూఎబి ప్రజాస్వామికముగా పని చేస్తున్నది. ఇదే పద్ధతిలో సర్కిల్, జిల్లా స్థాయిలలో కూడా ఏయూ ఎబి ని పటిష్ఠవంతం చేయాలి.
5. ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ వర్కింగ్ వుమెన్ కొ ఆర్డినేషన్ కమిటి (బి ఎస్ ఎన్ ఎల్ డబ్ల్యూ డబ్ల్యుసిసి) బిఎస్ఎన్ఎల్ ఈయు కి సబ్ కమిటీ గా ఏర్పడింది. బిఎస్ఎన్ఎల్ ఈయు నిర్మాణం లో , ఉద్యమాలలో మహిళలను క్రియాశీలురుగా చేసేందుకు, సమీకరించేందుకు ఈ సబ్ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఆల్ ఇండియా స్థాయిలో ఇది పని చేస్తున్నది. ఇదే పద్ధతిలో కొన్ని సర్కిల్సు లో కూడా ఈ సబ్ కమిటీ ఏర్పాటు చేయబడినది. మిగతా సర్కిల్సు లో కూడా బి ఎస్ ఎన్ ఎల్ వర్కింగ్ వుమెన్ కోఆర్డినేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి.
6. బి ఎస్ ఎన్ ఎల్ డబ్ల్యూ డబ్ల్యూ సిసి ఆల్ ఇండియా కన్వీనర్, బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్య వర్గ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులుగా వుంటారు.

7. ఆల్ ఇండియా యూనియన్ భోపాల్ లో ఆల్ ఇండియా స్థాయిలో యువ ఉద్యోగుల సదస్సు నిర్వహించింది. ఇదే విధముగా అన్నీ సర్కిల్సులో యువ ఉద్యోగుల సర్కిల్ స్థాయి సదస్సులు వీలయినంత వరకు 2019 మార్చి 31 లోగా నిర్వహించాలి.
8. ఆల్ ఇండియా/సర్కిల్/జిల్లా స్థాయి మహాసభలు/కార్యవర్గ సమావేశాలలో చేసిన నిర్ణయాల అమలుకు మధ్యంతర సమీక్షాను అన్ని స్థాయిలలో నిర్వహించాలి.

*******

కామ్రేడ్స్,

ఈ తీర్మానాలను, నిర్ణయాలను మన సర్కిల్ లో పటిష్ఠ వంతముగా అమలు చేద్దాం.

అభినందనలతో

P. Asokababu

(పి.అశోకబాబు )

సర్కిల్ సెక్రెటరీ